ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

- సైన్స్ ఫేర్‌కు తరలివచ్చిన విద్యార్థిలోకం
- ఎగ్జిబిట్లను తిలకించి సంతృప్తి

ఎగ్జిబిట్లను తిలకిస్తున్న వివిధ పాఠశాలల విద్యార్థులు

రోడ్డు భద్రతపై ఏర్పాటు చేసిన స్టాల్‌ను తికిస్తున్న విద్యార్థులు

జడ్చర్ల, జనవరి 8: బాల వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రదర్శించిన ఎగ్జిబిట్లు అందరినీ ఆకట్టుకున్నాయి. మండలంలోని పోలేపల్లి సెజ్‌లో ఎస్ వీఎం ఇంటర్నేషనల్ స్కూల్ పాఠశాలలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన రెండో రోజు కొనసాగింది. ప్రదర్శనలో ఒక్కోవిద్యార్థి ఒక్కో ఆలోచనలతో వారిలోని సృజనాత్మకతను వెలికి తీసి వివిధ రకాల పరికరాలతో ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య, రోడ్డు ప్రమాదాల నివారణ, వ్యవసాయం, వ్యర్థాలతో అనర్థాలు తదితర ప్రదర్శనలు తయారు చేసి ప్రదర్శించారు. భావితరాల శాస్త్రవేత్తలుగా నమూనాలను తయారు చేసి అందరినీ ఆలోచింప జేశారు. వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు తయారు చేసిన 861ప్రదర్శనలు తిలకించేందుకు తెలంగాణలోని వివిధ జిల్లాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు వందలాదిగా తరలివచ్చారు. విద్యార్థులు పెద్దసంఖ్యలో తరలిరావడంతో ఎస్ వీఎం పాఠశాల ఆవరణ విద్యార్థులతో సందడిగా మారింది. ఒకేసారి వందలాది మంది తరలిరావడంతో చాలా సమయం బయట క్యూలైన్లలో వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. విద్యార్థుల ప్రదర్శనలను చూసి ఆనందించారు. అలాగే ఎంపీ డీకే అరుణ వైజ్ఞానిక ప్రదర్శనను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రదర్శనలను తిలకించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఈవో ప్రవీణ్‌కుమార్, డీఎస్పీ వెంక ట్వేశ్వర్లు, ఎంఈవో మంజూలా డ్డి, ఎస్ వీఎం పాఠశాల ప్రిన్సిపాల్ ఎబనేజర్, బాలుయాదవ్, రవీందర్, శ్రీనివాస్, జడ్చర్ల సీఐ ఆది రెడ్డి, ఎస్సై శివానందం తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యేల పరామర్శ

బాధితులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), జనవరి 8: చిన్నచింతకుంట మండల కేంద్రానికి చెందిన కురుమూర్తి దేవస్థానం డైరెక్టర్ రవి సోదరుడు వెంకటేశ్, సం ఘం చైర్మన్ నెంబర్ కిష్టన్న, మద్దూరుకు చెందిన రాజు సోదరుడు చంద్రయ్య ఇటీవల మృతిచెందారు. విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంక ట్వేశ్వర్ రెడ్డి గ్రామాలకు చేరుకొని ఆయా కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కరుణాకర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఫిట్స్ వచ్చి వాగులో పడి చని పోయిన రాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

కొత్తపల్లి మండలంలో..

మద్దూర్, జనవరి 8 : కొత్తపల్లి మండలంలోని భూనేడ్‌కు చెందిన మహిపాల్ గౌడ్ రోడ్డుప్రమాదంలో గాయపడి పాలమూరులో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీఎ మ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి బుధవారం ఆయనను పరామర్శించారు. అలాగే ఎక్కమేడ్‌లో సర్పంచ్ నర్సప్ప మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.


బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న మాజీఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

పాలమూర్‌ను విద్యాక్షేత్రంగా మారుస్తాం

- మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ


పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూ బ్‌నగర్ టౌన్/హన్వాడ, జనవరి 8: పాలమూరును విద్యాక్షేత్రంగా మార్చేం దుకు కృషి చేస్తామని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు. అభివృద్ధి కార్యాక్రమాల్లో భాగంగా ఎంపీ బుధవారం జిల్లా కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా రూ.8కోట్లతో కేంద్ర ప్రభుత్వ నిధులతో డైట్ కాలేజీ ఆవరణలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. సమగ్ర శిక్షా అభియాన్ కింద కేంద్ర ప్రభుత్వం రూ.8కోట్ల26 లక్షలు మంజూరు చేయించారు. ఈ నిధులతో డైట్ కాలేజీలో కొత్త భవనాలు, అకాడమిక్ బిల్డింగ్, కాంపౌండ్ వాల్ ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే హన్వాడ మండలంలోని లింగన్నపల్లిలో రూ.20లక్షలతో నిర్మించిన జీపీ భవనం, గొండ్యాల పాఠశాలల్లో నిర్మించిన అదనపు గదులను ప్రారంభించారు. అలాగే మునిమోక్షంలో రూ.8లక్షలతో గ్రంథాలయం భవనం, రూ.20లక్షలతో మినీ హెల్త్ సెంటర్, రూ.5లక్షల సీసీ రోడ్డుతోపాటు నాయినోనిపల్లిలో అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. గోండ్యాలలో 12వ తేదీ నుంచి 17వరకు నిర్వహించే తిరుమలనాథ స్వామి ఉత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అనిత, గ్రంథాలయం చైర్మన్ మల్లు నర్సిం హారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మహేందర్, బీజేపీ మండలాధ్యక్షుడు వెంకటయ్య, తాసీల్దార్ కిష్టానాయక్, ఎంపీడీవో యశోదరమ్మ, మాజీ వైస్ ఎంపీపీ వడ్ల శేఖర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ కృష్ణయ్యగౌడ్, ముడా చైర్మన్ లక్ష్మన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

నమూనా భవనానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే జీఎమ్మార్

దేవరకద్ర/దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), జనవరి 8: నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ఇందిరమ్మ ఇల్లు నమూనా భవన నిర్మా ణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గానికి 3500 ఇండ్లు మొదటి విడుతలో మంజూరయ్యాయని, దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను గుర్తించి అర్హులందరికీ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. అనంతరం నియోజకవర్గ కేంద్రంలో సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. అలాగే కౌకుంట్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయా గ్రామాల ప్రజలు, అధికారులతో సమీక్ష నిర్వహించి సమస్యలపై ఆరా తీశారు. కార్యక్రమంలో తాసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాసరావు, టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవిం డ్‌కుమార్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ కథలప్ప, మాజీ ఎంపీపీ భారతమ్మ, నాయకులు పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

మక్తల్, జనవరి 8: ఉర్సుకు వచ్చి చెరువులో పడి వ్యక్తి మృతిచెందిన ఘటన మక్తల్ మండలం దాసరి దొడ్డిలో బుధవారం ఉదయం చోటుచేసుకున్నది. ఎస్సై భాగ్యల క్ష్మీరెడ్డి కథనం ప్రకారం.. ఊట్కూరుకు చెందిన పొర్ల నర్సింహ(34), భార్య పొర్ల పద్మతో కలిసి మంగళవారం దాసరి దొడ్డిలోని బంధువుల ఇంటికి ఉర్సుకు వచ్చాడు. మంగళవారం సాయంత్రం 7గంటలకు ఇంటినుంచి ఎవరికీ చెప్పకుండా బయటికి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు రాత్రి గ్రామంలో వెతికినా కనబడలేదు. బుధవారం ఉదయం నర్సింహ సడ్డకు డైరంగుల రంగప్ప గ్రామంలోని ఊర చెరువులో బహిర్భూమికి వెళ్లాడు. మృతుడి చెప్పులు చెరువు వద్ద కనబడడంతో చెరువులో నీ గుంతలో వెతకగా.. మృతదేహం లభ్యమైంది. భార్య పదమ్మ ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పంచనామా నిర్వహించి మక్తల్ దవాఖానకు తరలించి, కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ఒరిజినల్ సేల్ డీడ్
(లింకు డాక్యుమెంటు) పోయినందున
బహిరంగ ప్రకటన
తేదీ: 08.01.2025
ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయడమేమనగా నా క్లయింట్లు(1) శ్రీ మరికంటి నర్సింహారెడ్డి తండ్రి మరికంటి జోగిరెడ్డి (2) శ్రీమతి మరికంటి లక్ష్మమ్మ భర్త మరికంటి నర్సింహారెడ్డి, నివాసము ప్లాట్ నం. 303. శివగంగా అపార్ట్‌మెంట్, సాయిమందిర్ రోడ్, బాదేపల్లి గ్రామము, జడ్చర్ల మండలము, మహబూబ్‌నగర్ జిల్లా తెలంగాణ గారి తరపున జారీ చేయు బహిరంగ ప్రకటన ఏమనగా నాగర్‌కర్నూల్ జిల్లా, తిమ్మాజిపేట మండలము, మరికల్ గ్రామ శివారులోని సర్వే నం. 188/బి, 186, 187/డి యందలి విస్తీర్ణము ఎ. 01-38 గుంటల భూమికి నా క్లయింట్లు యజమానులు. ఇట్టి భూమికి సంబంధించిన సేల్ డీడ్ లింకు డాక్యుమెంటు నం. 9728/2013 యస్.ఆర్.ఏ జడ్చర్ల గలది పోయినది కనుక ప్రస్తుతము నా క్లయింట్ల అధీనములో లేదు. పై కనబరచిన లింకు డాక్యుమెంటుకు సంబంధించి ఎవరికైనా ఎలాంటి అభ్యంతరాలు, అధికారములు, హక్కులు, ఆక్షేపణలు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన నాటి నుండి (5) రోజులలోపు తమ ఆక్షేపణలను క్రింద కనబరచిన చిరునామాకు తెలుపగలరని ఇట్టి బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయనైనది. పై భూమికి హద్దులు: తూర్పు: బి. చంద్రశేఖర్‌రావు గారి భూమి, పడమర: రోడ్డు, ఉత్తరము: రోడ్డు మరియు యం. నర్సింహారెడ్డి గారి భూమి, దక్షిణము: కొన్నవారి భూమి.
డి. ప్రవీణ్ కుమార్, అడ్వకేట్,
జడ్చర్ల, సెల్ నం. 9490501330

నకిలీ విత్తనాలు విక్రయించిన షాప్ సీజ్

నవా బ్‌పేట, జనవరి 8: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి ఏజెన్సీస్‌లో వివిధ రకాల నకిలీ కూరగాయల విత్తనాలు విక్రయిస్తున్నారనే కారణంతో ఏవో కృష్ణకిశోర్ బుధవారం షాప్‌ను సీజ్ చేశారు. ఏవో కథనం ప్రకారం.. శ్రీలక్ష్మి ఏజెన్సీస్‌లో కొంతకాలంగా నకిలీ విత్తనాలు అమ్ముతున్నారనే సమాచారంతో ఏవో బుధవారం తనిఖీలు నిర్వహించగా.. కాకరకాయ, కీర, గోరుచిక్కుడు, బీరకాయల విత్తనాలు ఎలాంటి ధృవీకరణ పత్రం లేకుండా విక్రయిస్తుండడంతో 1966 సీడ్ యాక్ట్ ప్రకారం షాప్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. ఎవరైనా నకిలీ విత్తనాలు, ఎరువులు విక్ర యించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బోనస్ విడుదల చేయాలి

ధన్వాడ, జనవరి 8 : మండలంలో వివిధ గ్రామాల రైతులు వరిని విక్రయించిన నేటివరకు బోనస్ రాలేదని రైతులు,బీఆర్ఎస్ మండల నాయకులు సత్యనారాయణగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మండలకేంద్రంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే బోనస్‌ను విడుదల చేయాలని రైతులు ఐకేపీ కేంద్రాల్లో వడ్లను విక్ర యించి నెల రోజులు గడుస్తున్న నేటికీ బోనస్ రాక పోవడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారన్నారు.

సబ్సిడీకి ఎరువులు పంపిణీ

ధన్వాడ, జనవరి 8 : మండల కేంద్రంలో రైతువేదికలో బుధవారం మండల వ్యవసాయ ధికారి నవీన్‌కుమార్ రైతులకు సబ్సిడీ ఎరు వులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీఏసీబీ ఎరువులను రూ.40 గానురూ.20 రెండు కిలోల బస్తాను అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సైమన్‌రాజు, రాంచంద్రయ్య, లక్ష్మయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ఊట్కూర్, జనవరి 8: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మండల ప్రత్యేక అధికారి ఉమాపతి, ఎంపీడీవో ధనుంజయ గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని పులిమామిడి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పురుగులు లేని బియ్యం, నిత్యావసర సరుకులు, తాజా కూరగాయాలతో వండి విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే వంట ఏజన్సీలను తొలగిస్తామని హెచ్చరించారు. సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని హెచ్‌ఎంలను కోరారు. అనంతరం విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు ప్రభావతి, సత్య కళావతి, ప్రతిభ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, జనవరి 8: బోధనేతర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పీయూ నాన్ టీచింగ్(కాంట్రాక్టు) ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌జీ డిమాండ్ చేశారు. బుధవారం పీయూ వీసీ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎంకు త్వరలో ఉప కులపతులతో జరిగే భేటీలో తమ సమస్యలు నివేదించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పర్వతాలు, ప్రధాన కార్యదర్శి బుర్రన్న, కోశాధికారి రాజేందర్, నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

నారాయణపేట, జనవరి 9 : ప్రతిఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఆర్టీవో మేఘాగాంధీ అన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్టీవో కార్యాలయం వద్ద బస్సు, జీపు, లారీ డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆట పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. వాహనదారులు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాకారులు రవిశంకర్, కిరణ్, నరసింహా, బాలయ్య, లక్ష్మీ, అరుణ, సుగుణ, రాధ, జ్యోతి పాల్గొన్నారు.

పాఠశాలలో అవగాహన సదస్సు

కృష్ణ, జనవరి 8: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం ఏఎంవీఐ రఘుబాబు, ఎస్సై నవీద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు భద్రతా, ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులు భవిష్యత్‌లో ట్రాఫిక్ నిబంధనలను పాటించి వ్యక్తగతంగా వారి ప్రాణాలను కాపాడుకుంటూ కుటుంబం, దేశానికి బలం చేకూర్చాలని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

ఎగ్జిబిట్లను పరిశీలిస్తున్న చిన్నారెడ్డి

జడ్చర్ల, జనవరి 8: ఆరోగ్యం కాపాడుకోవాలంటే చిరుధాన్యాలు ఎంతో ఉపయోగపడతాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి పేర్కొన్నారు. బుధవారం జడ్చర్ల మండలంలోని పోలేపల్లి సెజ్‌లో ఎస్‌వీకేఎం ఇంటర్నేషనల్ పాఠశాలలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో చిరుధాన్యాల ప్రాధాన్యతపై ఏర్పాటు చేసిన సెమినార్‌కు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డారు. చిరుధాన్యాలు చాలా రుచిగా ఉండడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మంచిదన్నారు. చిన్నప్పటి నుంచే పెరిగే పిల్లలకు ప్రతిరోజూ చిరుధాన్యాలతో చేసిన వంటకాలను ఇస్తే శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయన్నారు. సైన్స్ లేనిదే అభివృద్ధి లేదని, సైన్స్ మానవాళికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అంతకుముందు వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకించి విద్యార్థులతో మాట్లా డారు. కార్యక్రమంలో డీఈవో ప్రవీణ్‌కుమార్, సీపీవో రవీందర్, సీఎంవో బాలుయాదవ్, డీఎస్‌వో శ్రీనివాస్, ఏఎంవో శ్రీనివాస్, ఎంఈవో మంజూలా డ్డి, సదాశివయ్య, ఎస్‌వీకేఎం పాఠశాల ప్రిన్సిపాల్ ఎబనైజర్, తదితరులు ఉన్నారు.

పీయూ అభివృద్ధికి కృషిచేస్తా..

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 8: పాలమూరు యూనివర్సిటీ అభివృద్ధికి కృషిచేస్తానని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. విద్యార్థుల పోరాట ఫలితమే పీయూలో లా, ఇంజినీరింగ్ కళాశాలలంటూ బుధవారం విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ సభను లైబ్రరీ ఆడిటోరియంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విశిష్ట అతిథిగా హాజరైన వీసీ జీఎన్.శ్రీనివాస్, రిజిస్ట్రార్ ఆచార్య డి.చెన్నప్ప మాట్లాడారు. వర్సిటీ అభివృద్ధికి విద్యార్థి సంఘాల సహకారం అవసరమన్నారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, ఓఎస్డీ టూ వీసీ మధుసూదన్‌రెడ్డి, సీపీఈ రాజ్‌కుమార్, ఎంఈడీ ప్రిన్సిపాల్ బషీర్‌అహ్మద్, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కార్తీక్‌కోదిగ, పీయూ జేఏసీ చైర్మన్ బత్తినిరాము, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలు

- కలెక్టర్ విజయేందిరబోయి

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 8: ప్రతి కళాశాలలో మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ (యాంటీ డ్రగ్ కమిటీ) ఏర్పాటు చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం కలెక్ట రేట్‌లో ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశంలో మాట్లాడారు. ఈ కమిటీలు నెలవారీగా సమావేశాలు, సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాల బారిన పడిన వారిని గుర్తించాలన్నారు. విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులు, కళాశాలల ప్రిన్సిపాళ్లకు ఆదేశించారు. సమావేశంలో ఎస్పీ జానకి, అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, డీఐఈవో కౌసర్‌జహన్, డీఎంహె ట్వో కృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిరబోయి, ఎస్పీ జానకి

పాఠశాలల్లో రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలి

- పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట రూరల్, జనవరి 8 : ప్రభుత్వ పాఠశాలలో రిజిస్టర్లను సక్రమంగా నిర్వ హించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలను చివరగా ఏ అధికారి విజిట్ చేశారని హెచ్‌ఎంను అడిగి తెలుసుకున్నారు. చివరగా ఎంపీడీవో పాఠశాలను విజిట్ చేసినట్లు తెలుసుకున్న కలెక్టర్ రిజిస్టర్‌ను పరిశీలించారు. కానీ అందులో ఎంపీడీవో సంతకం లేక పోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. 6వతరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు సరిపడా బెంచీలు లేవా అని ప్రశ్నించారు. పాఠశాలపై అంతస్తులో ఓపెన్ హల్‌కు ఎందుకు తాళం వేశారని అడిగారు. నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ తనకు బిల్లు చెల్లిం చలేదని హాల్‌కు తాళం వేసు కుని వెళ్లారని డీఈవో గోవిందరాజులు కలెక్టర్‌కు తెలిపారు. నిర్మాణం పూర్త యిన తర్వాత బిల్లు ఇచ్చినా.. ఇవ్వక పోయినా తాళం వేసు కొని వెళ్లరాదని, హాల్‌ను తెరిపించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం పాఠశాలలో బియ్యం బస్తాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం వంటగదిలోకి వెళ్లిన కలెక్టర్ మెనూప్రకారం ఎందుకు వండలేదని ఏజెన్సీవారిని నిలదీశారు. ఆరునెలలుగా బిల్లులు రాలేదని ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు. మెనూ పాటించని ఏజెన్సీ నిర్వాహకురాలికి మెమో జారీ చేయాలని డీఈవోను ఆదేశించారు. కార్యక్రమంలో తాసీల్దార్ అమరేంద్ర కృష్ణ, మున్సిపల్ కమిషనర్ సునీత, మధ్యాహ్న భోజన నిర్వహణ సమన్వయకర్త యాదయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల పరిశీలన

మరికల్, జనవరి 8 : మండలంలోని ఎస్సీ సంక్షేమ గురుకుల పాఠశాలను బుధవారం రాత్రి కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో పాముల బెదడ ఉందని, ప్రహరీగోడ ఎత్తు తక్కువగా ఉండడంతో ఇబ్బం దులు ఏర్పడుతున్నాయని కలెక్టర్‌కు తెలిపారు. పాఠశాలలో అందిస్తున్న భోజనంపై ఎలాంటి అభ్యంతరాలు లేవన్నారు. కలెక్టర్ స్పందిస్తూ పాఠశాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో రాంచంద్రనాయక్, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రౌండ్‌స్కూల్‌లో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

గురుతర బాధ్యతల నిర్వహణ

హన్వాడ, జనవరి 8: మండలంలోని మునిమోక్షం జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. కలెక్టర్‌గా మల్లిక, డీఈవో మయూరీ, ఎంఈవో రవీందర్, హెచ్‌ఎం శ్రీలత తోపాటు 10మంది ఉపాధ్యాయులై గురుతర బాధ్యతలను నిర్వర్తించారు. తోటి విద్యార్థులకు వివిధ పాఠ్యాంశాలపై బోధించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అబేదాబేగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులైన విద్యార్థులు

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

బాలానగర్, జనవరి 8: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై తిరుపాజీ సూచించారు. బుధవారం బాలానగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర మాధ్యమాలతో అపరిచితులు పంపించే లింక్‌లు ఓపెన్ చేయరాదని, ముఖ్యంగా వీడియో కాల్స్, ఇతర దేశాల నుంచి వచ్చే కాల్స్‌లో మాట్లాడరాదని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేశ్‌లింగం, చంద్రకాంత్, వినోద్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

అడ్డాకులలో అవగాహన కల్పిస్తున్న ఎస్సై శ్రీనివాస్

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దు

మూసాపేట(అడ్డాకుల), జనవరి 8: సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దని అడ్డాకుల ఎస్సై శ్రీనివాస్ సూచించారు. అడ్డాకుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ఈజీ మనికి అలవాటు పడిన సైబర్ నేరగాళ్లు మాయ మాటలతో సాంకేతిక ప్రరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ఆన్‌లైన్‌లో బ్యాంక్ ఖాతాలో డబ్బులను కొట్టేస్తున్నారని చెప్పారు. ఎవరైనా మోస పోతే వెంటనే 100, 1930కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివరామకృష్ణ, అడ్డాకుల పోలీసు సిబ్బంది, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

నవాబ్‌పేట మండలంలో..

నవాబ్‌పేట, జనవరి 8: ప్రజలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి నష్ట పోకూడదని నవా బ్‌పేట ఎస్సై విక్రమ్ సూచించారు. మండలంలోని పర్వతాపూర్ మైసమ్మ ఆలయ ఆవరణలో అక్కడికి వచ్చే భక్తులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల భక్తులు, ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నవాబ్‌పేటలో అవగాహన కల్పిస్తున్న ఎస్సై విక్రమ్

చైనా మాంజా ఉపయోగిస్తే చర్యలు

నారాయణపేట, జనవరి 9 : జిల్లా పరిధిలో ఎవరైనా చైనా మాంజ విక్రయించినా, వినియోగించినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. చైనా మాంజాపై ప్రభుత్వం నిషేధం విధించడం జరిగిందని ఎవరైనా మాంజ అమ్మినా, దాని వల్ల ఎవరికైనా ప్రమాదం జరిగినా చట్టప్రకారం కఠినచర్యలు తీసుకుంటామన్నారు. చైనామాంజ అమ్మితే 7ఏండ్ల జైలు శిక్ష, రూ.10వేల జరిమాన విధిస్తామన్నారు.

లారీని ఢీకొట